తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 342 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మార్చి 20, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

**●నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా**



**న్యూఢిల్లీ,మార్చి20(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్ లో జరిగిన కాల్పుల్లో (22 మావోయి స్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం

వివరాలు 2లో




## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

●కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు ●జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు ●నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి ●మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్ ●బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం

**హైదరాబాద్,మార్చి20(తెలుగు వెలుగు):** దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరు తోంది. ఇదొక అనిర్వచనీయ సందర్భం. ఉద్యోగాల్లో చేరుతున్న మీ అందరికీ అభినందనలు. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాము లయ్యే అవకాశం వచ్చింది. జీవిత కాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణను ఒక అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవడంలో మీరంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. 'ప్రజా ప్రభుత్వం-కొలువుల పండుగ' పేరిట పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు గత ప్రభుత్వాలు దాదాపు 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడంతో జీవితంలో అత్యంత విలువైన మీ సమయం కాలగర్భంలో కలిసిపోయింది. తెలంగాణ ఏర్పడితే ఖాళీలన్నింటినీ భర్తీ చేసి యువతలో ఒక విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని పెంచడానికి ప్రభుత్వాలు పనిచేస్తాయని భావించారు. కానీ యువతీ యువకుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉద్యోగం జీవితంలో వారికి ఒక మరుపురాని గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ

వివరాలు 2లో

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు






## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

**- జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత**

**హైదరాబాద్,మార్చి20(తెలుగు వెలుగు):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు

వివరాలు 2లో

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ



**హైదరాబాద్,20(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్

వివరాలు 2లో




## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**సూర్యాపేట,20(తెలుగు వెలుగు):** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్

వివరాలు 2లో

## మార్చి 21న అంతర్జాతీయ అడవి దినోత్సవం సందర్భంగా దామగుండం అడవి కన్నీటి రోదన




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

- హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత



**హైదరాబాద్,20(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు

వివరాలు 2లో

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

**హైదరాబాద్,మార్చి20(తెలుగు వెలుగు):** ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని



వాతావరణ శాఖ అంచనా వేసింది.ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర,

వివరాలు 2లో

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు– లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు– హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు– ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు– నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

● ఇద్దరు మహిళలు మృతి




**మెదక్,మార్చి20(తెలుగు వెలుగు):** మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళ్తున్నారు. అయితే గురువారం తెల్లవారు జామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**మహబూబాబాద్,మార్చి20(తెలుగు వెలుగు):** కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు– పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)

తొలి ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వాలు లేవు. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక మోడల్ గా నిలబడింది. ఒక పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుంటే, కొందరు సోషల్ మీడియా ద్వారా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రుణమాఫీ చేసినందుకు రైతులు కోపంగా ఉంటారా. ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మహిళలు కోపంగా ఉన్నారా. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించినందుకా, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నందుకా, 50 లక్షల కుటుంబాలకు 200 లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినందుకా. 43 లక్షల మంది ఆడబిడ్డల కోసం రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నందుకా. విద్యార్థినీ విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకా, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినందుకా, రోజూ 18 గంటలు పనిచేసినందుకా.. ఎందుకు కోపంగా ఉంటారని వేదిక ద్వారా సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఎస్.వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు– చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు– తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌నుముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040–23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సభలో కేటీ–ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు– ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు– ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు– తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ–ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ–ఆర్ఎస్ పుట్టు–క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ–ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు– కాంగ్రెస్‌కు, ఇటు– బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు– రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

● భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,మార్చి20(తెలుగు వెలుగు):** ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు– పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు.తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురనున్నాయని, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే గత పదిరోజుల నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగగా ఎండ వేడిమికి ప్రజలు అల్లాడిపోయారు. రానున్న రెండు రోజులపాటు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశంఉండటంతోఉష్ణోగ్రతలుతగ్గుముఖంపట్టనున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## కాటారంలో రంజాన్ శోభ: మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందులో మైనారిటీల సంక్షేమానికి హామీ"



**భూపాలపల్లి జిల్లా, మార్చి20(తెలుగు వెలుగు):** కాటారం మండల కేంద్రంలోని BLM గార్డెన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి, వారికి స్వయంగా పండ్లను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అందరూ బాగుండాలి, అందరితో పాటు మనమూ బాగుండాలి" అనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాం. రాబోయే రోజుల్లో మైనారిటీ పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం" అని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ప్రజలందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి గారు మాట్లాడుతూ, సర్వమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని, మతసామరస్యం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి చేస్తున్న కృషిని, ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల మధ్య సఖ్యత పెరుగుతుందని, అలాగే మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

## అందరికీ జై భీమ్ జై మాదిగ ?





**గుమ్మడిదల:** గుమ్మడిదలు మండల్ కాంకుంట గ్రామంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు %సతీ% బి ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి మందకృష్ణ మాదిగ అన్న గారు 30 ఏళు ్లగా ఉద్యమం చేయడం వల్ల ఈరోజు మనకు వర్గీకరణ సాధ్యమైంది కాబట్టి ఈరోజు ఈ విజయం కృష్ణన్న గారికి అలాగే ఎంతోమంది మన మాదిగ బిడ్డలు ప్రాణాలు సైతం అర్పించారు వారికి అంకితం చేయడం . కృష్ణన్న గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన కానుకుంట గ్రామ పెద్దలు అలాగే మన మాదిగ దండోరా సభ్యులు పెద్ద ఎత్తున ఇచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం థాంక్యూ అన్నగారు అందరికీ



ఈరోజు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ నీలం మధు ముదిరాజ్ గారిని వీరన్న గూడెం బొంతపల్లి జాతరకు ఆహ్వానించడానికి ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అన్న ఆలయ కమిటీ డైరెక్టర్స్ మరియు పార్టీ నాయకులు అందరం కలిసి ఆహ్వానించడం జరిగింది

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తెలుగు వెలుగు మార్చు20శంకర్ పల్లి:** మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకమైన ఎండి సర్తజ్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయుమ్,న్యాయవాది తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్ పాషా ( మీట్టు ), శివ కుమార్, శ్రీనివాస్,వినోద్ తదితరులు పాల్గొన్నారు

## భవిత కాలేజీలో ఎంసెట్ కోచింగ్

**- సదాశివపేటలో భవితలో షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్**

**సదాశివపేట:** స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సదాశివపేట పట్టణ పరిసర ప్రాంతాల ఇంటర్మీడియట్ సెకండియర్ సైన్స్ విద్యార్థుల సౌకర్యార్థం క్లోప్రాసిస్ హైదరాబాదు వారి సౌజన్యంతో ఎంసెట్ సాధారణ ఫీజుతో పట్టణంలోని మొదటిసారి ఎంసెట్ షార్ట్ టైం కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలియజేశారు మార్చ్ 24 మరియు 25 తేదీలలో విద్యార్థులందరికీ ఉచిత డెమో తరగతులు నిర్వహిస్తున్నాం కావున అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం ఈ సందర్భంగా షార్ట్ టైమ్ కోచింగ్ కి సంబంధించిన కరపత్రికను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి గారు కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం నీలోత్పల్ రెడ్డి పాల్గొన్నారుమిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లకు సాంప్రదించాల్సిందిగా సూచించారు9949667870,7382306884,9849147557 ,9963868984,9492028331




# మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

**● ఇద్దరు మృతి 11 మందికి గాయాలు నలుగురి పరిస్థితి విషమం**




**తెలుగు వెలుగు న్యూస్‌పెద్ద శంకరంపేట్ మార్చి 20:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయనగరం వాసులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో శ్రీశైల నుండి తుల్జాపూర్ భవాని మాతను దర్శించుకునేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్దకు రాగానే ఆగి ఉన్న ట్రావెల్ బస్సును వెనుక నుండి అతివేగంతో డీసీఎం బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారి పేరు నారాయణమ్మ (50) సురాపమ్మ (60) మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి సమాచారం అందుకున్న పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, సిబ్బంది అక్కడికి చేరుకొని శతఘాత్నులను చికిత్స నిమిత్తం జోగిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## 24న పటాన్చెరులో.. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు..



**పటాన్చెరు:** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా ఈ నెల 24వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 25 సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిరా?నాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, అష్ఫల్, లియాకత్, హమీద్, అజ్మత్, మోసీన్, మేరాజ్ ఖాన్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం



తెలుగు ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడులు మాజీమంత్రి రఘువీరారెడ్డి యాదవ్ ను కలిసి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీ ఉద్యమానికి మద్దతు సహాయ సహకారాలు అందించాలని కోరిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.మండల్ కమిటీ చైర్మన్ బిందేశ్వర ప్రసాద్ మండల్ మనవడు సూరజ్ మండల్ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో ఉన్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి యాదవ్ కార్యాలయంలో సూరజ్ మండల్ మరియు రఘువీరారెడ్డి బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం గురించి పోరాటం గురించి చర్చిస్తున్న సందర్భం తెలుసుకొని బేరి రామచంద్ర యాదవ్ బృందం హుటాహుటిన వెళ్లి రఘువీరా రెడ్డి యాదవ్ గారిని సూరజ్ మండల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి చర్చించడం జరిగింది. చర్చల్లో భాగంగా అనేక విషయాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా భారతదేశంలోని పేదరికం సామాజిక న్యాయం బీసీ ఎస్సీ ఎస్టీ లకు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం గురించి ఇద్దరు పెద్దలతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. గ త రెండు సంవత్సరముల నుండి బీసీ ఐక్యవేదిక ఏర్పాటు చేసుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం జరిగిందని రఘువీరా రెడ్డి యాదవ్ గారికి మండల్ గారికి నివేదించి అన్ని రిపోర్టులు చూపించడం జరిగింది ఇకముందు ఉమ్మడి రాష్ట్రాలలో బీసీల కొరకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేదల కొరకు ప్రత్యేకించి ఏకం చేసి ఐకమత్యంతో పోరాటం చేద్దామని కంకణం కట్టుకున్నందున పెద్దలు సూరజ్ మండల్ గారు రఘు వీరారెడ్డి గారు ఈ పోరాటానికి సామాజిక న్యాయ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అర్థించడం జరిగింది. ఈ సందర్భంలో సూరజ్ మండల్ గారు మరియు రఘువీరారెడ్డి యాదవ్ గారు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పరస్పర సహకారంతో తెలుగు రెండు రాష్ట్రాలే గాక భారతదేశంలో పేదరిక నిర్మూలనలో కలిసి పని చేద్దామని మా మద్దతు మీకు మీ మద్దతు కూడా మాకు ఉంటుందని తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనూ ఆంధ్రప్రదేశ్ లోను కలిసి పనిచేస్తామని ఐక్యవేదిక ప్రతినిధిగా హరిబాబును బిసి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ కృష్ణయ్య సమక్షంలో నియమించడం జరిగింది. రాజ్యాధికారమే ముఖ్య లక్ష్యంగా బీసీల ఓట్లు బీసీలకు అని సామాజిక న్యాయం కోసం ప్రమాణ పూర్వకంగా పనిచేస్తామని మండల గారిని రఘువీర్ గారిని నివేదించడం జరిగింది ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు రెండు కాకుండా భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో పేదరికంలో మగ్గుతున్న బడుగు బలహీన వర్గాల గురించి బీపీ మండల్ గారు సిఫారసు చేసిన 40 సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు ఒట్టే జానయ్య యాదవ్, యాదవ రాజ్యాధికార సమితి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నగేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, కృష్ణ గౌడ్, అశోక్ పద్మశాలి, రజక సంఘం మూర్తి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, మరియు బీసీ సంఘం నాయకులు



# చట్టసభల్లో బిల్లుల ఆమోదం చారిత్రాత్మక విజయం

**● మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**

**● పార్టీ శ్రేణులతో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**





రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించడం చారిత్రాత్మకమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు అన్నారు. గురువారం పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపుమేరకు.. బొల్లారం మున్సిపాలిటీలోని జ్యోతి థియేటర్ ముందు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ గారి చిత్రపటాలకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ.... చట్టసభల్లో రిజర్వేషన్ ఆమోదించినందుకు బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ విజయంగా అభివర్ణించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారు ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ గారు, చంద్రయ్య గారు, నరసింహ రాజు గారు, నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి గారు, సంపత్ రెడ్డి గారు, శ్రీధర్ రెడ్డి గారు, రమణయ్య గారు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ రాజు గారు, చక్రపాణి గారు, దీనానాద్ గారు, శ్రీమన్నారాయణ గారు, రాజారాం గారు, మాజీ వార్డ్ సభ్యులు భాస్కర్ గారు, నరేందర్ గారు, శేఖర్ గారు, ధర్మారావు గారు, శ్రీనివాస్ గారు, శ్రవణ్ గారు, శ్యామ్ గారు, ధన్రాజ్ గారు, నాగరాజు గారు, జగన్ గారు, దిగంబర్ గారు, జయరాం గారు తదితర అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**● రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**● బీసీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం**







**జిన్నారం:**తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిన్నారం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రవీందర్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు.ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు.ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో తిన్నారా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్ ఎంపీ అశోక్ శ్రీనివాస్ రమేష్ యనగండ్ల నరేందర్ కొనింటి మహేష్ పట్నం శ్రీనివాస్ పుట్టి భాస్కర్ రమేష్ భవాని అశోక్ గణేశ్ ప్రవీణ్ కృష్ణ రెడ్డి పల్నాటి భాస్కర్ కోటేష్ వెంకటేష్ వీరేందర్ మల్లేష్ బాలేష్ శ్రీరాములు బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మల్లికార్జున జాతర మహోత్సవానికి ఆహ్వానం



**గుమ్మడిదల:** పురపాలక సంఘం పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవ వేడుకలను ఈ నెల 23 (ఆదివారం) నుండి 26 (బుధవారం) వరకు యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆలయ నిర్వహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మల్లికార్జున స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే, మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం రోజున తన ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు మల్లేష్ యాదవ్, కిష్టయ్య యాదవ్, నాయకులు ప్రమోద్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తుడుము రవి పాల్గొన్నారు.

# బీసీ నాయకుల సమావేశం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణ మరియు మండల బీసీ సంక్షేమ సంఘం మరియు బీసీ యువజన సంఘం మరియు బీసీ విద్యార్థి సంఘం నాయకులు గురువారం నాడు సదాశివపేట పట్టణంలోని ఐబిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిద్రుప ప్రభు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ను బిల్లు ప్రవేశపెట్టడం వల్ల బీసీలకు అన్ని రంగాలలో అవకాశం వీలు కల్పించేందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగపరంగా కులాల వారీగా రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లు పాస్ చేసిన రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా 42 శాతం కంటే అధికంగా చట్టసభలో రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా సలహాదారులు కిష్టయ్య రాష్ట్ర నాయకులు గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పార్టీ మరియు జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం యాదవ్ మరియు జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు జావిద్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ సదాశివపేట పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు అంతయ్య మండల బీసీ సంఘం అధ్యక్షులు రాములు యాదవ్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోపాల్ బీసీ నాయకులు రమేష్ మండల బీసీ నాయకులు మల్లేశం సింగ మైనార్టీ జిల్లా అధ్యక్షులు

# గ్రాసిమ్ ఇండస్ట్రీతోనే అనారోగ్య సమస్యలని పలువురి అభిప్రాయం

**- క్యాన్సర్ పై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి**



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో సుమారు 200 నుండి 300 మంది క్యాన్సర్ బారిన పడటం చాలా ఆందోళన కలిగించే విషయమని శాసనసభ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.గురువారం శాసనసభ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఏ గ్రామంలో లేని విధంగా బలభద్రపురంలో ఏకంగా సుమారు 300 మంది క్యాన్సర్ బారిన పడటమే కాకుండా 30 మంది వరకు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారని సభ దృష్టికి తీసుకు వెళ్లారు.దీనికి కారణం అంతుబట్టని పరిస్థితి నెలకొందని, గ్రామస్థుల్లో మాత్రం అప్పటి వైసిపి ప్రభుత్వం, అప్పటి అవినీతి ఎమ్మెల్యే నిర్వాకంతో సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడా లాంటి 56 రకాల కెమికల్స్ ఉత్పత్తి చేసే గ్రాసిమ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయడం వలనే అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సంబంధించిన ముడిసరుకు, ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో తిరగడం వలన వాయు, శబ్ద కాలుష్యంతో పాటు జర కాలుష్యం కూడా ఏర్పడుతుందని ప్రజలంతా భావిస్తున్నారంటూ సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు. అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన చర్య చేపట్టలేదని అన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున క్యాన్సర్ బారిన పడుతున్నందున ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి క్యాన్సర్కు కారణాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు. ప్రత్యేకంగా పర్యావరణ, వైద్య ఆరోగ్య శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభ ద్వారా రామకృష్ణారెడ్డి కోరారు.

# విద్యార్థి రాణి శ్రీని సత్కరించి, అభినందించిన వీసీ ప్రసన్న శ్రీ

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ లోని ఎకనామిక్స్ విభాగ విద్యార్థిని జి రాణిశ్రీ ని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ సన్మానించి అభినందించారు.గురువారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో అమ్మ ప్రేమను వర్ణిస్తూ విద్యార్థి రాణిశ్రీ రాసిన పాటను గీతాలపన చేసి వీసీ ప్రసన్నశ్రీ కి అంకితం చేశారు. దీనిపై వీసీ స్పందించి విద్యార్థి రాణిశ్రీ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాణిశ్రీ కి ఉన్న రచన ఆసక్తిని, లోతైన భావంతో అమ్మ ప్రేమను వర్ణించిన విధానాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పెదవేగి మండలం కూచంపూడి గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన పెద అచ్చుయ్య, పుల్లమ్మ దంపతులకు జన్మించిన రాణిశ్రీ నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఎకనామిక్స్ చదువుతూ విద్యతో పాటు రచనాశక్తిని పెంచుకుందని అభినందించారు. అమ్మ, నాన్న, స్నేహితులు, ప్రకృతి వంటి సామాజిక అంశాలపై పాటలు,కవితలు రాయడం హర్షనీయమన్నారు. ఈ రచనలు అన్ని గ్రంథస్థం చేసి జన్మనిచ్చిన తల్లికి అంకితం ఇవ్వాలని రాణికి సూచించారు.రాణి రచనాశక్తిని గుర్తించి సహృదయంతో ఆమెను ప్రోత్సహించాలని సూచించారు.




# 103 సార్లు పాములు కాటు వేసినా... బతికి బట్ట కడుతున్న సుబ్రహ్మణ్యం ...! ?

- **చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ఒక వ్యక్తిని పాములు పగబట్టి కాటేస్తున్నాయా... లేదంటే ప్రమాదవశాత్తు పాములుకాటుకు గురి అవుతున్నాడా... అన్నది ప్రశ్నార్థకంగా మారింది...**
- **103 సారు కలవడం సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి బ్రతకడం ఒక చరిత్రే...**









**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి గున్నాల అనిల్ రెడ్డి:** ఇప్పటివరకు నూట మూడుసార్లు పాము కరిచి బయటపడ్డ వ్యక్తి ఎక్కడ లేడు ఒకటి రెండు సార్లు కరిస్తేనే స్వర్గ ప్రాప్తి చెందుతారు.. అలాంటి సుబ్రహ్మణ్యం కు 103 సార్లు పాము కాటుకు గురై బతికి బయటపడ్డాడు అంటే అతని సాక్షాత్తు దైవ పుత్రుడా లేక ఏమైనా శక్తులు ఉన్నాయా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే...బైరెడ్డిపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం మూడు దశాబ్దాలుగా పాముల బెడదను ఎదుర్కొంటున్నాడుఇలా వింత సమస్యతో సతమతం అవుతున్నాడు. పాము కాటుకు గురై మృత్యుంజయుడిగా మారాడు. వినడానికి కాస్త వింతగా ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉన్నా.. సుబ్రమణ్యం ఇప్పటివరకు 103 సార్లు పాము కాటుకు గురయ్యాడు.. అవును అన్ని సార్లు కూడా పాము కాటుకు గురై.. ఆసుపత్రి పాలై చికిత్స పొందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.18 ఏళ్ల వయసులో కర్ణాటక రాష్ట్రంలో నివాసము ఉంటూ తొలిసారి పాముకాటుకు గురైన సుబ్రహ్మణ్యం.. అయితే ఏ సర్ప దోషం ఉందో తెలియదు కానీ పాములు మాత్రం అతనిపై పగతో రగిలి పోతూనే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

# మూడు దశబ్దాల కల సాకరం



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 20 :** మూడు దశబ్దాల కల సాకారం అయినా వేల ఈ రోజు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏ బి సి డి వర్గీకరణ తెలంగాణ అసెంబ్లీలో ఎకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అలాగే టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ ఎంఐఎం పార్టీలకు ప్రత్యేకమైన ధన్యవాదములు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య మాదిగ గారు తెలిపారు, ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారు మీ యొక్క మరణం వృధా కాలేదు, అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షుడు పద్మశ్రీ గౌరవ మంద క్రిష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట పలితమే ఈ యొక్క వర్గీకరణ ఫలితం, మంద క్రిష్ణ మాదిగ చిత్ర పటానికి, మరియు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయిని మధు, నారగౌడ్, సంగమేష్ , గంగా రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు సంగయ్య, బొంత భాగయ్య, శంకరయ్య, బేతయ్య,రోమల సాయిలు, నాందేడ్ శివ కుమార్, వివేక్,ఆశయ్య, లక్ష్మయ్య, నరేష్, సాయిలు,భూమయ్య, నరేష్, గంగారాం, అలిగే యాదయ్య, అనిల్, అశోక్, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన స్వీట్స్ అందించండి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- శ్రీకృష్ణ స్వీట్ హౌస్, ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి షాది నగర్:** ప్రజలకు నాణ్యమైన స్వీట్స్ అందించాలని, మంచి నేతి మిఠాయిలు ప్రజలకు అందించి ఆరోగ్య పరిరక్షణ చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్ నగర్ పట్టణంలో పరిగి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ స్వీట్ హౌస్, ఫ్యామిలీ దాబా ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య తదితర పార్టీ శ్రేణులను స్వీట్స్ హౌస్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,ఇబ్రహీం, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అనూప్ మరొటియా, మనీష్, సాయి కృష, వెంకటయ్య, రాజు, భరత్,కిట్టు, తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం నాడు సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో బడుగు బలహీన వర్గాల మార్గదర్శకులు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ విజ్ఞాన ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వారసులైన విద్యార్థి యువజన ఉద్యోగ ఉపాధ్యాయ మహిళా మేధావులు కవులు కళాకారులు, వరుణ్ కుమార్ సమాంతర ఎడిటర్ జాతీయ కోఆర్డినేటర్ ఆఫ్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం యాదయ్య ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్, సిద్ధార్థ చౌదరి బ్లూ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్, వీర ప్రజ్వలీత్ గౌడ్, నంది కంది గ్రామవాసులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి రోజులు వచ్చాయి..!

**కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు**
**కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం..**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి షాది నగర్:** తెలంగాణ రాష్ట్రానికి, షాద్ నగర్ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పాలాభిషేకం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం హర్షనీయంఅని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుకుంటూ నూతన పథకాలకు కూడా శ్రీకారం చూడుతూ భవిష్యత్తు కాలంలో మరింత అభివృద్ధిలో అగ్రోగామిగా నిలుస్తుందని విశాల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**- 22 మంది మావోల హతం..**

**తెలంగాణ తెలుగు ప్రతినిధి హైదరాబాద్:** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గురువారం ఉదయం బీజాపూర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 22 మంది మావోలు హతమయ్యారు. ఒక జవాన్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.బీజాపూర్ జిల్లాలో భారీగా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో గురువారం ఉదయం 7 గంటల నుంచి భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో బీజాపూర్ %-% దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న అండ్రి అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపడుతుండగా.. ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోలు హతమయ్యారు. ఘటనాస్థలి నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు..



## 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్: జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 20 బంట్వారం: నేటి నుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న జిల్లాలోని విద్యార్థులందరికీ జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరూ గుంపులు గుంపులుగా గుమిగూడి ఉండకూడదు, పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్షా సమయంలో మూసివేయాలి. ఎవరైనా పరీక్షా కేంద్రాల దగ్గర చట్టవిరుద్ధమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఎస్పీ విద్యార్థుల గురించి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని, ఎక్కడ ఎవరికైనా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగితే డయల్ 100కి కాల్ చేసి పోలీసు అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టి కోణం





**తెలుగు-వెలుగు ప్రతినిధి చేర్యాల:** చేర్యాల మండల కేంద్రంలో మండల వర్క్ షాప్ కార్యక్రమం వాసవి గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఒకే దేశం ఒకే ఎన్నిక అవశ్యకతను వక్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "ఒకే దేశం, ఒకే ఎన్నిక" జనగామ జిల్లా కన్వీనర్ పజ్జూరి లక్ష్మీనరసయ్య గారు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ గారు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి గారు మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి గారు, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,సీనియర్ నాయకులు ముచ్చెంతుల సిద్ధారెడ్డి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యాసరేణి లక్ష్మీపతి, కుర్రారం బాల నర్సయ్య ,గోపాల్ రెడ్డి, కర్క తిరుపతి రెడ్డి,కాల్వ మహేష్,జి.రవీందర్ రెడ్డి,అవుల అజిత్, కృష్ణమూర్తి,బర్మా శ్రీనివాస్,గర్నేపల్లి కనకయ్య, ఆకుల దినేష్, నిమ్మ లక్ష్మా రెడ్డి,మల్లేశం,చల్ల బాల్ రెడ్డి,రవి,రాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్నా విద్యార్థిని విద్యార్థులకు అలురే మహానంద శుభాకాంక్షలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 20:** శుక్రవారం రోజు నుండి ప్రారంభ మవుతున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని భయాన్ని విడదోలాలని కంగ్టి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలూరే మహానంద అన్నారు. గురువారం కంగ్టి లో మాట్లాడుతూ..భయంతో కాకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. మంచి ఉత్తీర్ణత సాధించి కంగ్టి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పరీక్ష వ్రాయబోతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు పరీక్ష కేంద్రాలకు వెళ్లేటప్పుడు జాగ్రతగా వెళ్లాలనీ అన్నారు.



# రావమ్మా.. 'లక్ష్మీదేవి'.. తల్లి..

- సాకారం కానున్న లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కల..
- ఇక షాద్ నగర్ నియోజక వర్గంలో వ్యవసాయం కళకళ..
- పాదయాత్రలో స్వయంగా పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గద్దర్
- పలుమార్లు సీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- మొత్తానికి గంగమ్మను విడిచిన శంకరుడు..
- బీఆర్ఎస్‌కు పదేళ్లలో సాధ్యం కానిది ఏడాదిలో "వీర్లపల్లి శంకర్" సాధించాడు
- నియోజకవర్గంలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు










శంకరా.. గంగ విడుము పార్వతి చాలున్.. అన్న శ్రీనాథ కవి సార్వభౌముని వేడుకోలుగా రైతుల ఇన్నేళ్ల ఎదురుచూపులకు వీడ్కోలు పలుకుతూ మన "ఎమ్మెల్యే శంకరుడు" గంగను విడిచేందుకు సంసిద్ధమయ్యాడు. దశాబ్దాల ఎదురుచూపుల తర్వాత "లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్" రూపంలో ఆ గంగమ్మ షాద్ నగర్ నియోజకవర్గపు తలుపును తట్టబోతుంది. అసెంబ్లీలో బడ్జెట్ చర్చల్లో భాగంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ రిజర్వాయర్ కు నిధులను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో పాటు, రైతన్నలలో కూడా సంతోషం వెల్లి విరుస్తుంది. దశాబ్దాల ఎదురుచూపుల లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రస్తానాన్ని ఒక్కసారి పరిశీలిస్తే..! **అలా మొదలైంది..** షాద్ నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలన్నది ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం. నియోజక వర్గానికి పశ్చిమ వైపు చివరలో ఉన్న ఈ గ్రామం ద్వారా నియోజకవర్గంతో పాటు మూడు జిల్లాలకు నీరు అందించాలన్నది సంకల్పం. దీనికి ఆయన 2014 ఎన్నికల ముందు స్పష్టమైన హామీ ఇచ్చారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా రూపొందించిన ఈ రిజర్వాయర్ ద్వారా ఈ రెండు జిల్లాలతో పాటు, నల్గొండ జిల్లాకు కూడా నీరు అందించాలని ఆలోచన. అయితే 2014 ఎన్నికల తర్వాత ఈ రిజర్వాయర్ ను కేవలం నియోజకవర్గానికి పరిమితం చేస్తూ డిజైన్ మార్చారు. పది టీఎంసీల సాగునీటిని అందించాలన్నది అప్పటి ఆలోచన. ఈ మేరకు లక్ష్మీదేవి పల్లి, పద్మారం గ్రామాల పరిధిలో భూసేకరణ జరిపేందుకు సిద్ధమయ్యారు. అప్పటి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తుల ద్వారా భూములు సేకరించేందుకు సభను కూడా ఏర్పాటు చేశారు. తరువాత కథలోకి వస్తే.. **ఉద్యమాలు.. పోరాటాలు..** 2014లో తెలంగాణ ఆవిర్భావంతో పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ చకచకా పూర్తవుతుందని అందరూ ఆశించారు. కానీ రిజర్వాయర్ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు. దీనిపై పాలమూరు ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో పలు పోరాటాలు జరగగా, ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైయస్ షర్మిల, ప్రొఫెసర్ కోదండరాం, గద్దర్, వీర్లపల్లి శంకర్ లాంటి వారు ఎందరో ఇక్కడ రిజర్వాయర్ కోసం పోరాటం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ప్రతిపక్ష హోదాలో అప్పట్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. అయితే అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమని, ఉదండాపూర్ వరకు పనులు పూర్తయ్యాయని, త్వరలో రిజర్వాయర్ పూర్తి చేస్తామని హామీలు ఇచ్చిన ఎవరు నమ్మలేదు.. ఆందోళనలు మాత్రం ఆగలేదు. **కుర్చీ వేసుకుని కట్టిస్తానన్న కేసీఆర్** ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడారు. తాను రెండోసారి అధికారంలోకి వస్తే కుర్చీ వేసుకుని మరి ఈ రిజర్వాయర్ పూర్తి చేస్తానని చెప్పారు. కానీ రెండవ విడత కూడా వ్యవసాయ రైతులకు నిరాశ మిగిలింది. అప్పట్లో బిజెపి నాయకులు కుర్చీని కూడా తీసుకెళ్లి ఆ భూముల్లో ఉంచారు. ఈ కుర్చీలో కూర్చొని కట్టమని పలు ఆందోళనలు కూడా చేశారు. ఇక వర్తమానం లోకి వస్తే.. **వీర్లపల్లి.. మళ్లీ మళ్లీ..** తాను అధికారంలోకి వస్తే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయిస్తానని గత అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వీర్లపల్లి శంకర్ అధికారంలోకి వచ్చాక దీనిపై పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డిని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రాలు అందించారు. అసెంబ్లీలో కూడా ఈ రిజర్వాయర్ ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇక్కడ పాదయాత్ర కూడా చేసి ఉండడంతో ఈ రిజర్వాయర్ అవసరం పై ఆయనకు అవగాహన ఉంది. అందుకే రిసర్వాయర్ నిర్మాణం కోసం అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ చర్చలలో భాగంగా సాగునీటి రంగానికి బడ్జెట్లో 23, 373 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడంతో పెండింగ్ ప్రాజెక్టుల సరసన ఉన్న ఈ రిజర్వాయర్ కు కూడా మోక్షం లభించింది. ఇప్పుడు స్థానిక రైతుల నుండి హర్షం వ్యక్తం అవుతుంది. ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా చేయలేని పని తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏడాది కాలంలో పూర్తి చేశారని జేఏసీ నాయకులు జనార్ధన్ కరుణాకర్ తదితరులతోపాటు కొందుర్గు మండల నేత జితేందర్ రెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్ లు ఎమ్మెల్యే శంకర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. మొత్తానికి రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కల సాకారం కావడం సంతోషకరమైన విషయం అయితే, ఈ రిజర్వాయర్ నియోజకవర్గానికి కొత్త కళ తెస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. రిజర్వాయర్ నిర్మాణం అయితే నియోజకవర్గం సస్యశ్యామలంగా మారుతుంది..

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం: జగదీశ్వర్ గౌడ్

- హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు నిధులు మంజూరు పట్ల సంబరాలు..
- బీసీ/ఎస్సీ/మైనారిటీలకు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా లబ్ధి..



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** ఎస్సీ వర్గీకరణ,బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం చాలా సంతోషకారం,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ, శాసనమండలిలో ఆమోదం,బీసీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన వేళా,హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించిన సందర్భంగా పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దిశనిర్దేశంలో,నగర మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు హాఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినాయకుడు .రాహుల్ గాంధీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గల మంత్రులు బట్టి విక్రమార్క .దుద్దిల శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ .పొన్నం ప్రభాకర్ .గడ్డం ప్రసాద్ ఎమ్మెల్సీ .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,నగర మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటానికి నియోజకవర్గ నాయలులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మరియు నాయకులు మాట్లాడుతూ..బీసీలు/ఎస్సీల/ మైనారిటీలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా లబ్ధి పొందాలని.ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని, సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం శ్రీ.భట్టి విక్రమార్క కి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని,ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీ కులగణన/ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,పూజారి,కనకమామిడి నరేందర్ గౌడ్,సయ్యద్ సత్తార్ హుస్సేన్,సుదర్శన్,సయ్యద్ తహెర్ హుస్సేన్,జమీర్,శేరిలింగంపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,రవి, జంగయ్య,బాజి,జోషేప్, రవి,సంజు,కమోజీ, కనకారెడ్డి,జలీల్,సురేందర్ గౌడ్, కె.వెంకటేష్,మల్లేష్,పాషా,మౌలానా,దాసు,శంకర్,యూనిస్,ప్రభు గౌడ్,ప్రవీణ్,వెంకటేష్ ముదిరాజ్,దిలీప్,తిరుపతయ్య,ముజీబ్,నవీన్ యాదవ్, యాదగిరి,మహిళలు శిరీష,శ్రావణి,ఆశ,నవమి, అమరావతి, రామలక్ష్మక్,మహాలక్ష్మి,రమాదేవి, అన్నపూర్ణ,చంద్రకళ,పర్వీన్, కృష్ణ వేణి,రేణుక, రాధ,పుష్పాలత,పల్లవి,రాములమ్మ,బుజమ్మ తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి సతీష్

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 20 బంట్వారం:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి 23,108 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది గత బడ్జెట్ కంటే ఈ సంవత్సరం బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 1816 కోట్లు మాత్రమే అధికంగా కేటాయించడం జరిగింది. ఈ 1816 కోట్లు పెరిగిన ధరలకు మాత్రమే సరిపోతాయి విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు, ఈ బడ్జెట్ విద్యారంగానికి ప్రభుత్వ పాఠశాలలకు మరియు సంక్షేమ గురుకుల హాస్టల్సు కు యూనివర్సిటీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఈ బడ్జెట్ కేటాయించడం జరిగింది రాష్ట్రంలో ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్ల రూపాయల వరకు పెండింగ్లో ఉన్నాయి వీటిని వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి కానీ రాష్ట్రప్రభుత్వము విద్య రంగానికి 7.57% మాత్రమే కేటాయించారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్స్ కళాశాలకు యూనివర్సిటీలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో 30% నిధులు కేటాయించాలి ,యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలంటే ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదు, కాంగ్రెస్ ప్రభుత్వం రానురాను విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయకుండా తక్కువ నిధులు కేటాయించడం జరుగుతుంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని అలాగే వికారాబాద్ జిల్లా నుండి సీఎంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి గారు జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడం వలన విద్యార్థులు ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలకు వెళ్తున్నారు కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు అయిన మంచినీరు సౌకర్యం నాణ్యమైనటువంటి భోజనం అందించాలి టాయిలెట్స్ మరుగుదొడ్లు లేనటువంటి పరిస్థితి ప్రభుత్వ పాఠశాల కొనసాగుతుంది వెంటనే ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్లో విద్య రంగానికి 30%నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్ గోపాల్ ప్రశాంత్ రాజు అరుణ్ డి రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# గొల్లగూడ గ్రామంలో నీటి వృధా కథనంపై స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

**• గ్రామపంచాయతీ బోరు నీటినీ ట్యాంక్ లో నింపాలంటే ఒక్కరోజు పడుతుంది • గ్రామ బోరుతో పాటు మిషన్ భగీరథ నీరు రావటంతో ఐదు నిమిషాల నీరు పొంగి పొరాయి • ఎప్పుడో ఒకసారి ఇలా జరుగుతదని గ్రామస్తుల ఆరోపణ**

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 20 బంట్వారం:** వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంక్ నుండి నీరు వృధా అయిందని గురువారం కొన్ని పత్రికల్లో వచ్చిన కథనంపై గొల్లగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ స్పందించారు. ఈ ప్రచురిత ప్రకటన సరైనది కాదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవాలు తెలుసుకోకుండా ఇలా రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులు రావు అని మిషన్ భగీరథ సంబంధిత అధికారులు ఇచ్చిన ప్రకటనను బట్టి గ్రామంలో నీటి సమస్య కల్లెత్తకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ చెందిన బోరు ద్వారా నీటి ట్యాంకులో నింపడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీకి చెందిన నీటి ట్యాంకు నిండాలంటే సాయంకాల సమయంలో మోటార్ ఆన్ చేస్తే ఉదయం 8, 9 గంటల వరకు వాటర్ ట్యాంక్ నిండే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో గొల్లగూడ గ్రామ పంచాయతీకి చెందిన బోరు మోటర్ ఆన్ చేయగా అదే క్రమంలో రాత్రి సుమారుగా 10 గంటలకు మిషన్ భగీరథ నీరు రావడంతో గ్రామపంచాయతీ నీటి ట్యాంక్



తొందరగా నండి ఐదు నుండి పది నిమిషాలు మధ్య నీరు పొంగిపొర్లడం జరిగిందని తెలిపారు. నీరు పొంగిపొర్లుతున్న సమయంలో వాటర్ మాన్ నీటి ట్యాంక్ నుండి బోరు మోటర్ ఆఫ్ చేయడానికి వెళ్లే సమయంలో ఈ ఘటన జరిగి ఉండొచ్చని, నీరు ఒక ఐదు నుండి పది నిమిషాల మధ్య వృధా కావడం జరిగింది అన్నారు. ఇది అనుదినము కాదు కానీ ఇలాంటి మిషన్ భగీరథ నీరు రాని సంఘటనలు జరిగినప్పుడే ఈ విధంగా జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంక్ నిండిన సమయములనే



వాటర్ మ్యాన్ గ్రామపంచాయతీ బోరు మోటార్ను ఆఫ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై మిషన్ భగీరథ సిబ్బందిని వివరణ కోరగా రాత్రి 10 గంటలకు మిషన్ భగీరథ నీరు ఆ ట్యాంక్ లోకి వెళ్లడం ద్వారా ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందన్నారు. వాస్తవానికి మిషన్ భగీరథ నీరు వచ్చింది కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియదని మిషన్ భగీరథ సిబ్బంది తెలపడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలా సమస్య లేకుండా మంచినీరు అందించాలనే ఉద్దేశంతో నీటిని ట్యాంక్ లో నింపితే ఆంటీ సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ప్రతిరోజు కాదు ఎప్పుడన్నా ఒకసారి ఇలా జరుగుతది.. గ్రామస్తుల వివరణలినవబుపెట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామ ప్రజలు ఈ సంఘటనపై స్పందించారు. కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలలో వాస్తవాలు లేవని ప్రతిరోజు గ్రామానికి చెందిన నీటి ట్యాంక్ నుండి నీరు పొంగిపొర్లదని తేల్చి చెప్పారు. ఎప్పుడొ ఒకసారి ఇలా జరుగుతది తప్ప ప్రతిసారి ఇలా నీరు వృధా కాదని గ్రామస్తులు పేర్కొన్నారు. ట్యాంక్ నిండిన వెంటనే వాటర్ మెన్ బోర్ బంద్ చేయడానికి వెళ్లిన సమయంలోనే ఈ విధంగా నీరు వృధా కావడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# కొలపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం....

**• రోడ్డుపై ఉన్న వారిపైకి దూసుకేళ్లిన డీసీఎం వ్యాను...**

**• ఇద్దరు మృతి...మరో నలుగురికి తీవ్ర గాయాలు...**

**• మృతులు విజయనగరం జిల్లా వాసులుగా గుర్తింపు...**







**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 20:** దైవ దర్శనాల కోసం బయలుదేరిన వారిపైకి డీసీఎం వ్యాను మృత్యువు రూపంలో దూసుకొచ్చింది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట వద్ద కొలపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామునా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృత్యువాత పడగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం జిల్లా చీపురపల్లి గ్రామానికి చెందిన అప్పల సూరప్పమ్మ (60), నారాయణమ్మ (52) మృతి చెందారు. లక్ష్మీ, దేవీ ప్రియ, పవన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం జిల్లాకు చెందిన 40 మంది దైవ దర్శనాల కోసం గత పది రోజుల క్రితం బయలుదేరి వేళ్లారు. ఈ క్రమంలో షిర్డీ, తుల్జాపూర్ క్షేత్రాలను దర్శించుకుని శ్రీశైలం క్షేత్రానికి వేళ్లేందుకు బుధవారం రాత్రి బయలుదేరారు. గురువారం తెల్లవారుజామునా పెద్దశంకరంపేట వద్ద కొలపల్లి శివారుకు చేరుకుని జాతీయ రహదారి పక్కన టూరిస్టు బస్సును కాలకృత్యాల కోసం నిలిపివేశారు. బస్సులో నుంచి కొందరు కిందకు దిగగా, వారిపైకి డీసీఎం వ్యాను దూసుకొచ్చింది. ఈ ఘటనలో అప్పల నారాయణమ్మ (50) అక్కడికక్కడే మృతి చెందగా, క్షతగాత్రులైన సూరప్పమ్మ, లక్ష్మీ, దేవీప్రియ, పవన్‌లకు తీవ్రగాయాలు కావడంతో వీరిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా, మార్గమద్యలో సూరప్పమ్మ(60) మృతి చెందగా, గాయాలైన వారిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు బస్సులోని ప్రయాణికుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతదేహాలకు జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు

# తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన పద్మ బాల్ రాజ్

**- బాలరాజు ను ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి**



**నర్సాపూర్ మార్చి 20 తెలంగాణ తెలుగు వెలుగు పత్రిక ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కౌడిపల్లి మండలం తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పద్మ బాల్రాజ్ ఆలయ కమిటీ తరఫున నియమించడం జరిగింది ఆలయ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన పద్మ బాలరాజును టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి స్థానిక ఎంపీటీసీ సయ్యద్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించి బాలరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన బాలరాజ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నాకు ఈ పదవి కి నియమితులు చేసినందుకు నా వంతు శాయశక్తుల ఆలయ అభివృద్ధితోపాటు భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయలపూర్ శంకర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం యాదవ్ తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు: జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ గారు ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 122 పరీక్షా కేంద్రాలలో 22,412 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేస్తూ.., ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 20:** నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల పరిధిలోని దుదగొండా గ్రామ లో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మరియు తెలంగాణ లో ఓబీసీ రిజర్వేషన్ పెంచుతామని బీసీ డిక్లరేషన్ సభ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ మాట ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెరవేరుస్తామని అన్న సందర్భంగా అట్టి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగింది అందుకుగాను బీసీలకు రాజకీయంగా విద్యాపరంగా ఉపాధి పరంగా బీసీ రిజర్వేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని ఇట్టి కులగణను చేసి తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే గారు అన్నారు అందుకుగాను ఈరోజు ప్రజల మధ్యలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటాలకు పాలభిషేకం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు బిసి సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు





# దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం, వెల్లివిరియాలి: పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ముసాపేట లో సీనియర్ నాయకులు మోయిజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాస్ లతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం, వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం, సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని, ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సతీష్ రెడ్డి ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం..

**- మోఇస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ శ్రేణులు..**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పీఏసీ చైర్మన్ ఆర్కెపూడి గాంధీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్కపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి/కూకట్పల్లి:** కూకట్‌పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు జిహెచ్ఎంసి ఆఫీస్ లో ఓటర్ల నమోదు , ఓటర్ల తొలగింపు మరియు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతూ ఈ ఆర్ ఓ వంశీకృష్ణనీ అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశమునకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులకు సమాచారము ఇవ్వకపోవడంతో జనసేన పార్టీ కూడ ఎన్నికల సంఘం తో గుర్తింపు బడ్డ పార్టీ తమ గుర్తు గాజు గ్లాస్ గుర్తు అని అధికారులకు గుర్తు చేశారు. ఇకపై అన్ని రాజకీయ పార్టీలతో పాటు తమకు కూడా సమాచారం ఇవ్వవలసిందిగ జోనల్ కమిషనర్, ఈ .ఆర్ .ఓ ని కోరుతూ జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వర రావు ,వేముల మహేష్ ,కాలిగినీడి ప్రసాద్ , పులగం సుబ్బు పాల్గొన్నారు.



# మార్చి 21న అంతర్జాతీయ అడవి దినోత్సవం సందర్భంగా దామగుండం అడవి కన్నీటి రోదన

● పిడిస్ జిల్లా కార్యదర్శి వై గీతా

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 20 బంట్వారం:**తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిలో నేవీ రాడార్ స్టేషన్ కోసం 2010 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దీని ప్రస్తావన తీసుకువచ్చారు కానీ ప్రాజెక్టు యొక్క ప్రక్రియను బహిర్గతం చేయకుండా దీని మీద ప్రజలకు అవగాహన కల్పించకుండా కార్యచరణను లోపయుక్త గా కొనసాగించారు దామగుండం అడవిలో 2900 ఎకరాల భూమిలో 2713 ఎకరాలు ఎండోమెంట్ ల్యాండ్ 2009 సంవత్సరంలో రిజర్వు ఫారెస్ట్ గా మార్చారు కానీ నేటికీ ప్రభుత్వ వెబ్సైట్లో ఎండోమెంటు ల్యాండ్ నే గాని ఉంది. ఈ ప్రాంతంలో దామగుండం, అనంతగిరి జంట అడవుల కు అనంతగిరి కా హవా - లక్ష మరీ జోంక దవ దామగుండం పోతే యమగండం పోతది అనే నానుడీలకు గల కారణం ఈ అడవులలో దాదాపు 16 వేల రకాల ఔషధ గుణాలు కలిగినటువంటి వృక్షాలు మరియు మూలికలు ఉండటం చేత ఈ గాలిలో అనేక రోగాలను నయం చేసే మహత్యం గా వర్ణిస్తారు.ఈ దామగుండం అడవిలో 500 రకాల అరుదైన వృక్షాలు ఉన్నాయి మరియు దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన వృక్షాలు కూడా ఉన్నాయి ఇలాంటి అడవిలో అసలు ఔషధ మొక్కలు లేవని ఇక్కడ 0.4% అడవి మాత్రమే ఉన్నది అని అధికారులు తప్పుడు రిపోర్టు ఇచ్చారు. రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం 899 చెట్లను మాత్రమే నరికి వేస్తామని ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ అండ్ మేనేజ్మెంట్ టీమ్ ఇన్చార్జి అధికారి కెప్టెన్ జీఎం రావు పేర్కొన్నారు.ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఫ్) 1,93,562 చెట్లను తీసేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.2017లో నే న్యాయస్థానానికి అధికారులు చెప్పిన మాట ప్రకారం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జరగబోయే అటవీ నష్టానికి నష్టపరిహారంగా 11,74,000 చెట్లను నాటి వాటిని నాటినప్పటి నుండి 10 సంవత్సరాలు పరిరక్షిస్తాము చెట్టు నాటిన మూడు సంవత్సరాల తర్వాత వాటి స్థితిని చూసి ప్రాజెక్టుకు అవసరమైన చెట్లను కొట్టడానికి అనుమతి తీసుకోవాలని కోర్టు ఒప్పందం ఉంది.(ఇందులో ఏది వాస్తవం గా తీసుకోవాలో అధికారులు స్పష్టం చేయాలి)కానీ 2010 నుండి ఇప్పటివరకు కనీసం చెట్లు నాటడానికి స్థలం కూడా ఎక్కడ కేటాయించలేదని చెట్ల పెంపకం ప్రారంభించలేదని సమాచారం హక్కు చట్టం ద్వారా అధికారులు తెలియజేశారు. కానీ కోర్టు ఒప్పందాన్ని ధిక్కరించి ఇప్పటికీ అడవిలో ప్రాజెక్టు అవసరాలు నిమిత్తం 125 ఫీట్లు, వెడల్పు 27 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికీ అనేక చెట్లను తొలగించారు అందులో కొన్ని రీ ప్లాంటేషన్ చేశారు అది కూడా శాస్త్రీయమైనటువంటి పద్ధతిలో చేయడం ద్వారా అవన్నీ కూడా ఎండి పోతున్నటువంటి పరిస్థితి ఉంది.మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఒప్పందం ప్రకారం ఎలాంటి వృక్షహాని జరగకుండా చూస్తామని చెప్పి నిర్ధాక్షిణ్యంగా ఒక ఇంజనీర్, బొటానిస్ట్, జియాలజిస్ట్, ఫారెస్ట్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరగాల్సిన రీప్లానిటేషన్ ప్రక్రియను ఆశాస్త్రియ పద్ధతుల్లో జెసిబి, హిటాచి, క్రేన్ డ్రైవర్లతో చెట్లను మట్టిలో నుండి తవ్వి బండ లాంటి నేల ఉన్న స్థలంలో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా నీరులేని భావి వద్ద గొంతు కోసినట్లుగా ఫిబ్రవరి మార్చి నెలల చెట్లను రీప్లాంటేషన్ చేస్తు వృక్ష స్మశానం ఏర్పాటు చేశారు. గతంలో కూడా ఎముకలు కొరికే చలికాలంలో పచ్చని అడవికి నిప్పు పెట్టి ఈ సంఘటన ప్రశ్నించిన స్థానిక ప్రజలను బెదిరించి పచ్చని దామగుండం అడవిని అగ్నిగుండం గా మార్చారు.ఈ అడవిలో దాదాపు 20 లక్షల చెట్లతోపాటు షెడ్యూల్ -1 షెడ్యూల్ -2 షెడ్యూల్ -4 మొదలగు వన్య మృగాలైన చిరుతలు, ఎలుగుబంటి, తోడేళు



,,నక్కలు, కొండ గొర్రెలు, జింకలు, దుప్పులు, కుందేళ్లు, అడవి పిల్లులు, ముంగిసలు వంటి అనేక జంతువు జీవరాసులు అనేక రకాల పక్ష జాతులు జాతీయ పక్షి నెమళ్లు ఈ అడవిలో ఉన్నాయి ఈ జంతు జీవరాసులను ఏం చేస్తారు ఎక్కడికి పంపిస్తారు అనే దానిమీద స్పష్టత లేదు.దీనితోపాటు దామగుండం మరియు అనంతగిరి జంట అడవుల నుండి ఈసీ, మూసి, కాగ్న, నదుల ఉద్భవ స్థానానికి రక్షణ అవసరం లేదా గంగా నదికి 150 కిలోమీటర్ల దూరంలో ఎట్లాంటి పరిశ్రమలు నిర్మాణాలు చేపట్టకూడదని సెన్సిటివ్ జోన్ గా ఆంక్షలు ఉన్నాయి వాటిని ఈ మూడు నదుల జన్మస్థానమైన దామగుండం, అనంతగిరి కి ఎందుకు అమలు చేయరు హైదరాబాదులో మూసి ప్రక్షాళన కోసం వేల కోట్లు ఖర్చు చేసి పేదల నివాసాలను నిర్ధాక్షిణ్యంగా కూలుస్తూ భవిష్యత్తు తరాలకు ప్రకృతి సహజత్వాన్ని అందించాలని చెప్తున్నారు. మరి అదే సహజమైన ప్రకృతిని అడవిని భవిష్యత్తు తరాలకు ఇవ్వాల్సిన బాధ్యత ఎందుకు మర్చిపోతున్నారు. ఈ దామగుండం పరివాహక ప్రాంత తాండాల ప్రజలు అడవి పై ఆధారపడి పశుపోషణ అటవీ ఉత్పత్తులతో జీవనం కొనసాగిస్తున్నారు వారి ఉపాధి జీవన విధానం ప్రశ్నార్థకం గా మారబోతుంది.వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927 ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 పిసా ఆక్ట్ 1996 అటవీ హక్కుల చట్టం 2006బయోలాజికల్ డైవర్సిటీ ఆక్ట్ 2002తెలంగాణ రూల్స్ 2015 రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలను విస్మరిస్తూ తప్పుడు పద్ధతులలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎండోమెంట్ డిపార్ట్మెంట్,ఇరిగేషన్డి పార్ట్మెంట, ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్,, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ట్రైబల్ డిపార్ట్మెంట్, ఇలా అన్ని శాఖలు తప్పుడు నివేదికలు చూపిస్తూ అనుమతులు ఇవ్వడం జరిగింది.1973లో ఉత్తరప్రదేశ్లో ప్రభుత్వం 300 చెట్లను నరకడానికి అనుమతిస్తే చెట్లతో పాటు మమ్మల్ని కూడా నరకమని గిరిజన మహిళలు పోరాడిన చిప్కో ఉద్యమ స్ఫూర్తి గల దేశంలో మనం ఉన్నాం మరి 2900 ఎకరాల గల అనేక ఔషధ మొక్కలు కలిగినటువంటి అడవి విధ్వంసం ఆపలేమా? నీళ్లు నిధులు నియామకాల కోసం 1200 మంది అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో సహజ సిద్ధమైన అడవి సంపద కు నదుల ప్రాముఖ్యతకు ప్రాధాన్యత,దామగుండంలో 2713 ఎకరాల భూమిలో అతి పెద్ద భూస్వామి గల రామలింగేశ్వరుల ఆలయం ఉంది ఈ గుడికి వచ్చి గుండంలో మునిగితే అనేక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం ఈ గుడికి శ్రావణమాసం, కార్తీక మాసం మరియు శివరాత్రికి వేలాదిమంది భక్తులు రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి వస్తుంటారు వారి మనోభావాలకు విరుద్ధంగా ప్రాజెక్టు రిపోర్ట్ లో నిర్ణయాలు ఉన్నాయి. దేశంలో అయోధ్య రామ మందిరంతో రాద్ధాంతం చేసిన మతోన్మాద బీజేపీ నేడు దామగుండం రామలింగేశ్వరుడిని విస్మరిస్తోంది రాముడి మీద ఉన్న భక్తి రామలింగేశ్వరుడు మీద లేదు కారణం మత రాజకీయాలు మాత్రమే అయోధ్యలో ఓట్లు వేసే ప్రజలు ఉన్నారు దామగుండం అడవిలో వృక్షాలు, జంతు జీవరాసులు ఉన్నాయి వీటికి ఓట్లు లేవు వారికి కావాల్సింది మత రాజకీయాలు కానీ ప్రజల మనోభావాలు, వారి యొక్క మెరుగైన ఆరోగ్యం జీవన విధానం కాదు.దామగుండంలో నిర్మించే రాడారు స్టేషన్ తో నౌకలు జలంతర్గానీలకు సిగ్నల్స్ కేంద్రంగా ఉంటది అని చెప్తున్నారు రాడార్ కేంద్రం దేశభద్రత రిత్యా అవసరమే కానీ ప్రజల ఆరోగ్యానికి పర్యావరణానికి నష్టం కలిగించకుండా వేరే చోటుకు మార్చమని కోరుతున్నాము రాడార్ కేంద్రం కోసం దేశంలో నిరుపయోగమైన ప్రజా వాసాలకు



దూరమైన ప్రాంతాన్ని నిరుపయోగమైనటువంటి ప్రాంతాన్ని కి ఈ బదిలీ చేయాలని కోరుతున్నాము. ఉదాహరణకు కేజీఎఫ్ కర్ణాటక రాష్ట్రంలో గల నిరుపయోగమైనటువంటి స్థానం ఎందుకంటే రాడార్ కేంద్రాలు అన్ని కూడా దీవులు ఎడారి ప్రాంతాలు ప్రజావాసాలకు దూరంగా ఉండాలని ఉంది.పాలకులు చెబుతున్నట్లుగా ఇది వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ ) కేంద్రం అంటున్నారు మరి వీఎల్ఎఫ్ వేవ్ లెంత్ తరంగాల పనితీరు 10 నుండి 100 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది అలాంటప్పుడు దామగుండం నుండి ఎటు చూసినా వంద కిలోమీటర్ల దూరంలో ఎటువంటి సముద్రతీర ప్రాంతం లేదు అంటే ఇది కోర్టు డాక్యుమెంట్లో అధికారులు చెప్పిన విధంగా ఈ ఎల్ ఎఫ్ (ఎక్ట్రీమ్లీ లో ఫ్రీక్వెన్సీ) రాడార్ స్టేషన్ ఈఎల్ఎఫ్ తరంగాల వేవ్ లెంత్ లక్ష కిలో మీటర్ల దూరం దీని తరంగాలు పనిచేస్తాయి కాబట్టి వేల కిలోమీటర్ల దూరంలో సముద్రం మధ్యలో ఎక్కడో ఉన్నటువంటి నౌకలకు జల అంతర్గామీలకు సిగ్నల్స్ ఇవ్వడం కుదురుతుంది. 1090 ఎకరాల టెక్నికల్ ఏరియా మొత్తం స్తంభాలు వైర్లు ఉండటంతో చెట్లు తొలగిస్తారు 310 క్వార్టర్స్ బిల్డింగులు నిర్మాణాలు చేయాలంటే చెట్లు తీయాల్సిందే అంటే దాదాపు మొత్తం అడవి పోతుంది. కానీ అధికారులు అడవి పోదు అని చెప్పేది అవాస్తవమైనదని అర్థమవుతుంది ఈ రాడార్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి రేడియేషన్ ఎఫెక్ట్ కాకుండా 100 ఎకరాలు హజార్డ్ జోన్ గా కేటాయించడం జరిగింది మరి రాడార్ స్టేషన్ కు బయటి ఉన్న ప్రజల పరిస్థితి ఏమిటిఒక సెల్ టవర్ వాడుతున్నప్పుడు 25 కిలోమీటర్లు సిగ్నల్స్ ఇస్తుంది దానికి 300 మీటర్ల దూరంలో గుడి, బడి, ప్రజావాసాలకు దూరంగా ఉండాలని నిబంధన ఉన్నప్పుడుఈ ఎల్ ఎఫ్ లక్ష కిలోమీటర్ల దూరం సిగ్నల్స్ ఇస్తుంది మరి రాడార్ కేంద్రం నుండి గుడి, బడి, ప్రజావాసాలకు 1000 కిలోమీటర్లు దూరంలో ఉండాలి. అలాంటప్పుడు కనీసం రెండు లేదా మూడు వందల కిలోమీటర్ల దూరంలో ప్రజలకు రాడార్ స్టేషన్ కు మధ్య దూరం ఉండాల్సిన అవసరం లేదా ఈ తరంగాలు తయారవుతున్నప్పుడు 10 మెగావాట్ల విద్యుత్ వాడతారు వేడి పెరుగుతుంది. ఒక బాధ్యత కలిగిన భారత పౌరులుగా ఆర్టికల్ 51 ఏ (జీ) లోని ప్రాథమిక విధిగా అడవిని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని రాడర్ స్టేషన్ ప్రజావాసాలకు దూరంగా మరోచోటఏర్పాటు చేయాలని మా న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తున్నాము నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడాలని రాజ్యాంగ హక్కులు కాపాడాలని ఈ దేశంలో ప్రశ్నిస్తే దేశద్రోహులు వివిధ రకాలుగా రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి విధానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఒకవైపు న్యాయ పోరాటం చేస్తుంటే అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును వ్యతిరేకించే వారిపై దేశద్రోహం కేసులు పెడతామని మాట్లాడడం విచిత్రంగా కనిపిస్తుంది. ఈ రాడర్ కేంద్రాన్ని వేరే చోటుకు తరలించమని మాట్లాడిన వాళ్లు దేశద్రోహులైతే బిజెపి పాలిత ప్రాంతాలలో ప్రధానమంత్రి రాష్ట్రంలో ముందు ఈ కేంద్రానికి స్థలం కేటాయించి దేశభక్తిని ఎందుకు చాటుకోలేదు. ప్రత్యేక తెలంగాణ నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ ఆశయాలకు విరుద్ధంగా కొనసాగుతున్న విధ్వంసాన్ని ఆపి సహజ వనరుల ను కాపాడుకోవడం కోసం నేడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ ఎందుకు మాట్లాడట్లేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి బీజాలు పడినపట్టి నుండి రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలన్నీ కూడా అడవి పట్ల ప్రకృతి పట్ల సహజ వనరుల పట్ల దొంగ ప్రేమను చూపుతున్నాయి. కేవలం ఓట్ల కోసం, కోసం మాత్రమే రాజకీయాలు చేస్తూ రాజ్యాంగానికి విరుద్ధంగా పర్యావరణానికి నష్టం చేస్తూ ప్రజల యొక్క మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని విస్మరిస్తున్నారు. పై విషయాలను అన్నింటిని సమూలంగా పరిశీలన చేసి వాటికి సంబంధించిన అధ్యయనాలను మరోసారి స్వయంగా మీరు కూడా తెలుసుకొని దామగుండం అడవిని తెలంగాణ రాష్ట్రానికి మరియు సౌత్ ఇండియాకి డెమొక్రటిక్ గా ఎకనామికల్ గా తీవ్ర నష్టం జరగకుండా కాపాడవలసిందిగా కోరుతూ ఈ అంశం పైన చర్చించి దామగుండం అడవిలో నిర్వహిస్తున్న రాడార్ కేంద్రాన్ని ప్రజావాసాలకు దూరంగా మరో ప్రాంతానికి మార్పు చేయడం కోసం అనేక ఔషధం గుణాలు జీవవైవిద్యం కలిగినటువంటి ఈ అడివి కొన్ని లక్షల కోట్ల విలువ చేసేటటువంటి ఆక్సిజన్ ను అందిస్తున్నప్పుడు మూడు వేల కోట్ల ప్రాజెక్ట్ కోసం ఇంత నష్టాన్ని చవి చూడడం సరైనది కాదు. దామగుండం అడవిని కాపాడడం కోసం న్యాయ పోరాటాన్ని చేయాలని కోరుతున్నాం.





# తడ్కల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు చప్పులతో సంబరాలలో పాల్గొన్నా ఖేడ్ ఎమ్మార్పీఎస్ అలిగే జీవన్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 20:** నారాయణఖేడ్: నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్,క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ ఆధ్వర్యంలో తడ్కల్ లో బుధవారం బసవేశ్వర చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో బాణాసంచాలు పేలుస్తూ డప్పు చప్పులతో నాట్య ప్రదర్శనలు,సంబరాలు చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నినాదాలు చేశారు.అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ సోదరులు ఘనంగా పాలాభిషేకం చేశారు.మాదిగ అమరవీరులకు ఘన నివాళు లర్పించారు.నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన పొందిందన్నారు.జనాభా ప్రతిపాదికనా ఏదైతే మేము కోరుకున్నామొ మా జనాభా ప్రకారం 11% కోరడం జరిగింది.దానికి కోసం కూడా భవిష్యత్తులో పోరాటం చేస్తాం.ఈ అసెంబ్లీలో ఆమోదించినటువంటి బిల్లును స్వాగతిస్తున్నాం.మా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది.ఈ దేశంలో మూడు ఉద్యమాలు జరిగినాయి.మొదటిది స్వాతంత్రం ఉద్యమంలో అనేకమంది అమరవీరులు అయినారు.రెండవది తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది అశ్రువులు బాసినరు.మూడవది మాదిగ దండోరా ఉద్యమంలో 24 మంది అమరులైనారు.అనేకమంది త్యాగాలు విడిచిపెట్టిన కుటుంబాలను ఆదుకోవాలని,ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో ఆ కుటుంబాలకు అందజేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ ఎస్సీలు ఉన్న 59 కులాలను సమానంగా పంచాలని లేకుంటే ఉద్యమం చేపడుతామని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదించిన సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా అండగా ఉన్న ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక విలేకరులకు,పోలీసు శాఖ వారికి,పరిపాలన అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం అమరవీరుల త్యాగం కు దక్కిన ఫలితం ఈ వర్గీకరణ ఉద్యమం కై తన జీవితాన్ని త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ అన్న కి యావత్ మాదిగ సమాజం చాలా రుణపడి ఉంది.మాదిగ సమాజం ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ మందకృష్ణ మాదిగ కి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు,సహకార దర్శి చిలుక గంగారం,డప్పుల అధ్యక్షులు ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు మోషే, ప్రధాన కార్యదర్శి లింగోల గంగారం,చాప్ట పవన్ కుమార్,మోజెస్,యం.జైపాల్, గాంధీనగర్ యేసు,చిలుక నవీన్,లింగోల సాయిలు,ఎర్రోళ్ల రాజు,జబ్బ సాయికుమార్ జబ్బా నాని,మేత్రి బాలయ్య మేత్రి,యేసయ్య,జంగ్గి బి,తుకారాం,మేత్రి,నర్సింలు,మేత్రి జైపాల్,మేత్రి కిష్టయ్య,వాల్మార్ మాణిక్,మేత్రి తుకారాం,ఎర్రోళ్ల యాదయ్య ఎర్రోళ్ల మల్లయ్య,ఎర్రోళ్ల రమేష్ ఎర్రోళ్ల రాజు,ఎర్రోళ్ల పర్వయ్య,ఎర్రోళ్ల నవీన్,దొడ్డు సాయిలు,చిలక రాములు,జోగు పోచయ్య,వజ్రకండి సాయిలు, గాంధీనగర్ సందీప్,ఎర్రోళ్ల నాగేష్,ఎర్రోళ్ల ఆకాష్,ఎర్రోళ్ల సామ్సన్,ఎర్రోళ్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.












### శారీరక,మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం: సూపరింటెండెంట్ డాక్టర్ రామ గుర్రెడ్డి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుకు నోటి ఆరోగ్యం చాలా అవసరమని నోటి ఆరోగ్యం సరిగా లేకపోవడం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి అన్నారు. గురువారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే పురస్కరించుకుని ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ గుర్రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్రెడ్డి మాట్లాడుతూ నోటి ఆరోగ్యం సరిగ్గా లేకపోతే శారీరక,మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. డెంటల్ సర్జన్ డాక్టర్ సిహెచ్ఎస్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ పద్మశ్రీ, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్, ఇంకా డాక్టర్లు కోటేశ్వరి, అమృత,చారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సరోజిని, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డీకే దుర్గాప్రసాద్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రూ.3 లక్షల చెక్ అందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరంకు చెందిన నల్లమిల్లి వెంకట రామారెడ్డి కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.3 లక్షల చెక్ అందజేశారు. గురువారం రామవరంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన వెంకట రామారెడ్డి కి రూ.3 లక్షల చెక్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ శివరామకృష్ణంరాజు, సర్పంచ్ గిరడా గంగాభవాని, ఎన్ డి ఏ నేతలు తేనెల శ్రీను, నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,చింతా సురేష్ రెడ్డి, నెంబర్ వన్ శ్రీను తదితరులు ఉన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మార్చి 20(తెలుగు - వెలుగు):** ధర్మసాగర్ మండలం చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన జింక రాజు ఇటీవల మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి వెళ్లి రాజు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జఫర్ గడ్ మండలం ఏబీ తండా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే మిత్రుడు బానోత్ వెంకట్రాం నాయక్ సతీమణి బానోత్ లక్ష్మి మృతి చెందడం తో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం...

- ప్రజా ప్రభుత్వం బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్దపీట...
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 - 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని, సహచర మంత్రివర్గ మండలికి అభినందనలు అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి లు పాల్గొన్నారు. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్టాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా.. గ్యాస్ సిలీండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ. 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ. 6వేల కోట్లును బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం




హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువుఅయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్ ,హరీష్ రావులు అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారనీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90 వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారనీ అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు. అనేక పాఠశాలలు మూసి వేశారనీ, విద్యార్థులను మోసం చేసారనీ విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు అన్నారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారనీ నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్ ను పకడ్బందీగా, ప్రణళికబద్ధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్ధపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యతనీ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారనీ నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యాచరణ ఉంటుందని సత్యం శ్రీరంగం తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక స్వాలంబన సాధించేందుకు కృషి చేయాలి...

- పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్ర రెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా కృషి చేయాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చంద్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు తమ వంతు కృషి చేయాలని ఇందుకు ప్రభుత్వం కూడా తోడ్పాటు ఇస్తుందని తెలియజేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా సిఓ సుజాత టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు వి. శోభరాణి, కార్యదర్శి వెంకటలక్ష్మీ కోశాధికారి సౌజన్యపాపిరెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి ఆర్పీ రాణి , కవిత, ఎల్లకొండ శ్వేత గుప్తతో పాటుగా మహిళా గ్రూప్ లీడర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకుడు ప్రేమ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శామీర్ పేటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ స్వగృహము లో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా శంకర్, వేముల.మహేష్, కలిగినీడి.ప్రసాద్, అడబాల.షణ్ముఖ , సురేంద్రనాథ్,సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం.సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61వ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లీ నియోజకవర్గ నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఈటెల రాజేందర్ నివాసానికి బయలుదేరి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కూకట్ పల్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరిగా ఈటెల రాజేందర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అభిమాన నాయకుడు అన్నా అంటే నేనున్నానని భరోసా ఇచ్చే మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు తాము వెన్నంటి ఉంటామన్నారు. పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాను అన్నారు. ఈ రాష్ట్రానికి మరియు దేశానికి సేవ చేస్తూ ఎన్నో ఉన్నత పదవులను పొందాలని ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నియోజకవర్గంలోని వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కర్ణాటక లోని యాద్గిర్ జిల్లా సిద్ధలింగేశ్వర స్వామి దేవాలయంలో సిద్ధ లింగేశ్వరుడికి కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం జరిగిన పూజా కార్యక్రమంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తో పాటుగా కూకట్పల్లి కి చెందిన నాయినేని తులసిరావు , వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ ముల్కనూరులో వరల్డ్ స్పారో డే నిర్వహణ




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 20:** కరీంనగర్ జిల్లా: చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు మోడల్ స్కూల్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్,వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు. ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ ఒక జీవి మరొక జీవి పై ఆధారపడవలసి ఉంటుందని ఆహార సమతుల్యత నియమాన్ని గూర్చి వివరించారు. ఈ వేసవికాలంలో మూగజీ వాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అందుకు గాను విద్యార్థులందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు మరియు ఆహార పదార్థాలను పక్షుల కోసం ఉంచవలసిందిగా కోరారు. విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి, పిచ్చుకలకు. మరియు పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన నాటకాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి..వివిధ కాంపిటీషన్ లలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు.

## తాను మరణించినా నేత్రాలు సజీవం...






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 20:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంశాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు.గురువారం జరిగిన అంత్యక్రియల గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహారిస్తున్నారు.

## 11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు....

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 20:** తిమ్మాపూర్ మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 11 రోజులకు చేరుకున్నట్లు జేఏసి కన్వీనర్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ వంతడుపుల సంపత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యత తీసుకొని విగ్రహాలు ఆవిష్కరణ కృషి చేయాలని డిమాండ్ చేసినారు.స్పష్టమైన హామీ వచ్చేవరకు దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. మహనీయుల విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించాలనే లక్ష్యం తో కొనసాగుతున్న జేఏసి కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.11 వ రోజు దీక్షల్లో జేఏసీ సభ్యులు మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, కనకం రాములు,పాశం అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,మాజీ ఎపటసి కనకం కొమురయ్య,సంగుపట్ల మలేషం,పార్నంది జలపతి, కోయడ మురళి,ఖమ్మం కృష్ణ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు అలువాల సంపత్, అనిల్,కొమ్ము సంపత్,తాళ్ల పల్లి నందకిషోర్,మేకల సునీల్,అవునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రోడ్లు,ఇతర మౌళిక రంగాలను అభివృద్ధి పరుస్తాం
- ఏజెన్సీలోని మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి సహకరిస్తాం
- పాకాల చెరువు నీరు బయ్యారం పెద్ద చెరువుకు అందించేందుకు కృషి చేస్తా
- గార్ల,బయ్యారం మండలాలకు రెండు పంటలకు,సాగు తాగు నీరు అందిస్తాం
- మంత్రి దనసరి అనసూయ (సీతక్క)







**బయ్యారం, మార్చ్ 20:** గురువారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధిలో రేవంత్ సర్కార్ ముందుందని అన్నారు. మండలంలోని లక్ష్మీనరసిపురం నుండి గౌరారం వెళ్లే రహదారిపై వట్టే వాగుపై బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసి పనులకు శిలాఫలకం ఆవిష్కరణ చేశారు.గౌరారం నుండి వినోభనగరం,గురిమెల్ల వెళ్లే బీటి రహదారి నిర్మాణానికి రూ.1కోటి 80 లక్షల నిధులతో భూమి పూజ చేశారు.మండల కేంద్రంలోని దామర చెరువు నుండి కోటగడ్డ కు వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి రూ.3కోట్ల 10లక్షల వ్యయంతో పనులు పూర్తయి బీటి రోడ్డు ప్రారంభోత్సవం గావించారు. బయ్యారం నుండి మొట్ల తిమ్మాపురం వెళ్లే రహదారిపై వట్టేవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులతో పనులు పూర్తి చేసి బ్రిడ్జి ప్రారంభోత్సవం గావించారు.మండలంలో సుమారుగా రూ.10 కోట్ల నిధులు వెచ్చించి పనులకు ప్రారంభోత్సవాలు,శిలాఫలాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం రెండు పంటలు పండితేనే కుటుంబాలు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఇక్కడ ఒకటే పంట పండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాకాల చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంది పంపులవాగులో పంపు చేసి ఆ నీరు బయ్యారం చెరువుకు రప్పించి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని,రెండు పంటలు పండే విధంగా ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ నా ములుగు నియోజకవర్గంతో పాటు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఏజెన్సీ గ్రామాలకు రేవంత్ సర్కార్ ఐటిడిఏ నిధులు రూ.17వేల కోట్లు వెచ్చించిందని,ఆ నిధులతో ఈ ప్రాంత రోడ్లు,రవాణా సౌకర్యాలు, ఉపాధి కల్పన తో ఈ ప్రాంతంను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఎవరు కూడా అధైర్య పడవద్దని వెనకా, ముందు పథకాలు అందరికీ వస్తాయని తెలిపారు.ఓసి వర్గాలలో కూడా కూలి పనులకు వెళ్లే కటిక పేదవారు ఉన్నారని, వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అదే విధంగా మన గిరిజన ప్రాంతాలకు ఐటిడిఏ ల ద్వారా అత్యధిక నిధులు, ఇండ్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరడంతో అదనపు ఇండ్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగిందని, రాబోయే కాలంలో ప్రతి పేదవాడికి ఇండ్లు వస్తాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 57వేల ఉద్యోగాలు ఇచ్చిందని,ఇంకా ఉద్యోగాలు రానటువంటి డిగ్రీ,ఇంటర్ చదివిన విద్యార్థులకు రాజీవ్ వికాసం ద్వారా నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,అర్హులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఏజెన్సీలోని పోడు రైతులకు త్రీఫేస్ కరెంటు అందే విధంగా కృషి చేస్తామని, దానికి తోడు సోలార్ విద్యుత్,పంపు సెట్లను ప్రతి పోడు సాగు రైతులకు అందించే విధంగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి నాకు విడదీయరాని సంబంధం ఉందని,రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపనలకు వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్,ఆర్డిఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్,డిఎస్పీ తిరుపతిరావు, తహాశీల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఐటిడిఏ డిఇ చందర్,ఏఈ శ్రీనివాస్,ఆర్ అండ్ బి డిఇ,ఏఇ,పంచాయతీ రాజ్ శాఖ ఈఇ,డిఇ,ఏఇ,సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి, తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి, వెంకటపతి, వేల్పుల శ్రీనివాస్, నర్సయ్య, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నించినందుకు పెద్దలింగాపూర్ కాల్వ పనులపై నిలదీసినందుకు నా మీద దాడులా?

- ప్రజపాలనలో ప్రశ్నిస్తే నేరమా.?





**మానకొండూర్,మార్చి20:** ఫేస్ బుక్ లో వాట్సఫ్ లో స్టేటస్ లలో ప్రశ్నించిన కార్యకర్తల పై నాయకుల పై పోలీస్టేషన్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసంఈరోజు మానకొండూర్ లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న, కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ,మాజీ ప్రతినిధులు, %దీ=ా% పార్టీ కుటుంబ సభ్యులతో.ఈ రోజు పత్రికా మీడియా మిత్రులు సమావేశంలో మాట్లాడుతూ నిన్న గుండారం లోని నా ఇంటి పై కవ్వంపెల్లి సత్యనారాయణ తన అనుచరులతో నాపై దాడి, ఇల్లు ముట్టడి కార్యక్రమం పెట్టుకున్నాడు ఈ ప్రజపాలనలో ప్రశ్నిస్తే దాడులా చేస్తారా అని అన్నారు. నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నేను నిరంతంరం ప్రజల గొంతుకైనా మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటానని అన్నారు. నేను ప్రజల తరుపున ప్రశ్నిస్తే నీ కాంగ్రెస్ గూ%శీ%డాలతో నన్ను చంపించే కుట్ర చేస్తావా అని అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజలే వాళ్ళ తరుపున ప్రశ్నించే ప్రతినిధిగా నాకు అవకాశం కల్పించారని అన్నారు.మీ కాంగ్రెస్ పప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల మీద, అబద్ధపు 420 హామీల మీద ప్రశ్నించిన నాయకుల మీద ప్రతీ పోలీసు స్టేషన్ లో కేసులు, వేధింపులు. చేయడం చాలా బాదకరం అన్నారు.గత 15నెలల నుండి గన్నేరువరం డబుల్ రోడ్డు పనులు ఎందుకు పూర్తవ్వట్లేదని ,15నెలల నుండి ఏం అభివృద్ధి చేసినవు? అని ప్రశ్నిస్తున్న అన్నారు. నిన్న అసెంబ్లీ లో మొత్తం అబద్దాలు చెప్పినవని మానకొండూర్ నియోజకవర్గం లో నేను అభివృద్ధి చేయలేదు అని చెప్తున్నావు కదా నేను చేసిన అభివృద్ధి ఆనవాళ్లు ఏ గ్రామానికి వెళ్లిన ఉంటాయని అన్నారు. నా హయాంలో అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్ట్ ,మిడ్ మానేరు,రంగనాయక సాగర్,తోటపెల్లి ఆన్ లైన్ రిజర్వాయర్,25సబ్ స్టేషన్లు, డబల్ రోడ్లు, సిసి రోడ్లు, డబల్ బెడ్రూమ్ లు, మహిళా సంఘ భవనాలు, అంబేద్కర్ సంఘ భవనాలు,బ్రిడీలు,అన్ని కుల సంఘ భవనాలు,రైతు వేదికలు,వైకుంట థామాలు నిర్మించడం జరిగిందని నీవు ఏ గ్రామానికి నేను చెప్పినవి అన్ని దర్శనమిస్తాయి అన్నారు. చివరికి నువ్వు ఉంటున్న %మీూా% క్యాంపు ఆఫీస్ కూడా మేం కట్టిందే అని గుర్తుంచుకోగలరని అన్నారు.మీరు ఈ పద్దతి ఇలాగే కొనసాగిస్తే ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ కాల్వ పనుల కోసం 3.19కోట్ల తో %దీ=ా% హయాంలోనే అంచనా వేసి సాంక్షన్ ఇవ్వడం జరిగింది. అక్కడ కొంత భూమి ఫారెస్ట్ ల్యాండ్ కింద ఉంటే దాన్ని తీసివేయడం జరిగిందని అన్నారు. ఇద్దరు రైతులకు ల్యాండ్ అక్విషన్ లో డబ్బులు ఆగిపోయినాయి అలాగే కొంతమంది రైతులకు చెట్ల కోసం డబ్బులు రావాల్సి ఉంటే అప్పటి ప్రభుత్వం దృష్టికి గౌరవ మంత్రి %ఖు=% దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయినాయని అన్నారు. అప్పటి మేము చేసిన పనులవల్లనే నేడు బతుకమ్మ చెరువులోకి నీళ్లు వచ్చి మత్తడి దూకుతుందని అన్నారు. అనంతరం మానకొండూర్ గ్రామంలో అంభేద్కర్ విగ్రహానికి పూల వేసి కవ్వంపెల్లి సత్యనారయణకి మంచి బుద్ది ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు.

# దివ్యమైన జీవితానికి ఆధ్యాత్మిక సాధన చేయాలి : రఘుపతి మాస్టారు

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సూచించిన దివ్యత్వానికి దశ సూత్రాలు ఆచరించి దివ్యమైన జీవితాన్ని గడపడానికి ఆధ్యాత్మిక సాధన చేయాలని శ్రీ సత్యసాయి వ్రతావధాని యడవల్లి రఘుపతి మాస్టారు సూచించారు. గురువారం అనపర్తి మండలం పేరా రామచంద్రపురం శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, సాయిరామారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రీ సత్యసాయి సామూహిక వ్రతంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, వ్రత పూజలు చేయించి మాట్లాడారు.షిరిడి సాయి, సత్యసాయి, ప్రేమ సాయి అవతార వైభవం పై అవగాహన పెంచుకొని వారు సూచించిన సూక్తులు, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తల్లిదండ్రులపై ఉందన్నారు. పూజల్లో ఉన్న అంతరార్థాలను గ్రహించి, ఆత్మవిశ్వాసంతో, ఆత్మార్పణ భావంతో పూజలు చేస్తే దైవానుగ్రహాన్ని పొంది, ఆనందమయ జీవితాన్ని గడపవచ్చునని ఆయన అన్నారు. వ్రత కథలో ఐదు అధ్యాయాలను చెబుతున్నప్పుడు భక్తులు పారవస్యంతో తన్మయులయ్యారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొని, మానవ జీవితాన్ని ధన్యత చేసుకోవడానికి కృషి చేయాలని, వచ్చే నెలలో ప్రశాంతి నిలయంలో నిర్వహించే పర్తి సేవలకు యువత తరలిరావాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా రఘుపతి మాస్టారు ని సత్యనారాయణరెడ్డి, సాయి రామారెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తేతలి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు కర్రి శ్రీనివాసరెడ్డి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా సేవాదళ సమన్వయకర్త రోహిణి కుమార్, జోనల్ కన్వీనర్ బోనం విజయసాయి, రంగంపేట సబ్ జోన్ కన్వీనర్ మల్రెడ్డి వీర్రాజు, ఈలకొలను సేవా సమితి కన్వీనర్ తిక్కిశెట్టి సుబ్బారావు, సబ్జోన్ ఆధ్యాత్మిక కన్వీనర్ తోటకూర సత్యనారాయణ, ముకుందవరం భజన మండలి కన్వీనర్ పంట సాంబశివరావు, కోటపాడు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కందర్ప వెంకట అమర్నాథ్, మండల బిజెపి అధ్యక్షుడు కర్రి బుల్లిరెడ్డి, రాజమహేంద్రవరం శ్రీ సత్యసాయి గురుకులం అభివృద్ధి కమిటీ సభ్యుడు టి.సోమిరెడ్డి, కొప్పవరం మురలీకృష్ణారెడ్డి, స్థానిక సేవాదళ్ సభ్యులు నల్లమిల్లి మణికంఠరెడ్డి, వీర బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, తాడి రాజశేఖర్ రెడ్డి, పప్పు శంకరరావు, కర్రి రామకృష్ణారెడ్డి, టి. విజయలక్ష్మి, ఎం.వరలక్ష్మి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ సంస్కరణలు రావాలి !



రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

# పక్కా ఓటర్ కార్డుకు అడుగు పడాలి




- ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి
- ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి పెట్టాలి

**న్యూఢిల్లీ,మార్చి20:** ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అనుసంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పుడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# పథకాల పేర్లు మార్పులు

- రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు

**విశాఖపట్టణం,మార్చి20:** ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ– ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొలగించడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చివేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు. దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు– పథకాలకు..ఇటు– కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడుతోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపునిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ– పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు దిగారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ– పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 20 మార్చి 2025





# విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

**● విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు**

**● ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు**

భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్ట్?ను ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్?ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్? టోర్నమెంట్?లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్?లో చాహల్ పంజాబ్ కింగ్స్? ఫ్రాంచైజీకి ఆడనున్నాడు. గతేడాది జరిగిన మెగావేలంలో పంజాబ్? రూ.18 కోట్ల భారీ ధరకు చాహల్?ను కొనుగోలు చేసింది.

# బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

**● ఐపీఎల్‌కు బీసిసిఐ గ్రీన్ సిగ్నల్**

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్ లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి. ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది.



# హెచ్‌సీఏలో భారీ అవినీతి..

**● రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రొకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి. అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్ ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఐపీఎల్ కప్పు కోసం రికీ పాంటింగ్ పూజలు!



ఐపీఎల్ 2025 కోసం అన్ని టీమ్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ఓ టీమ్ మాత్రం పూజలు చేస్తోంది. అది కూడా ఏ సాధారణ పూజలు కాదు.. పెద్ద పెద్ద హోమాల రేంజ్‌లో చేస్తున్నారు. ఆ పూజలు చూస్తే ప్రత్యర్థులు కూడా భయపడి వారితో మ్యాచ్‌లు ఓడిపోయేలా ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ పుట్టినప్పటి నుంచి ఆడుతన్నా.. ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేదు. వారితో పాటు ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కూడా కప్పు కొట్టకపోయినా.. వాళ్లకున్నంత ఫ్యాన్ బేస్ కూడా పంజాబ్‌కు లేదని చెప్పు కోవచ్చు. ట్రోఫీ గెలిచేందుకు వాళ్లు చాలా సార్లు టీమ్‌లను మార్చేశారు. కెప్టెన్లను ఎన్ని సార్లు మార్చారో లెక్కేలేదు. అలాగే అనేక సార్లు జెర్సీలు, జెర్సీ రంగులు, లోగోలు ఏకంగా టీమ్ పేరు కూడా మార్చుకున్నారు. ఎన్ని మార్చినా, ఏం చేసినా వాళ్లకు కప్పు మాత్రం రాలేదు. అయితే ఈ సారి మాత్రం కప్పు కచ్చితంగా కొట్టాలనే ఉద్దేశంతో ఏకంగా భారీ భారీ పూజలు కూడా చేస్తున్నారు.అయితే ఈ పూజలో పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లతో పాటు ఆ జట్టు హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పాల్గొన్నాడు. అక్కడున్న పూజారులు పూజలు చేయిస్తుంటే.. ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ పూజలు చూస్తుంటే ఈ సారి కప్పు పంజాబ్ కొట్టేలా ఉందని అభిమానులు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ పూజలు పంజాబ్ కింగ్స్‌కు ఎంత వరకు కలిసి వస్తాయో, వారికి మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందిస్తాయో లేదో చూడాలి. ఇక పోతే పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఓవరాల్‌గా పంజాబ్ టీమ్ కూడా బాగుంది.



## రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌కు

# జంపాకు నో ఛాన్స్!




ఐపీఎల్ 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. ఆదివారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. గతేడాది తృటిలో టైటిల్ చేజార్చుకొని రన్నరప్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంతో టీమ్ బలహీనతలను అధిగమించిన సన్‌రైజర్స్.. పేపర్‌పై భీకరంగా కనిపిస్తోంది. ఇప్పటికే జట్టు ఆటగాళ్లంతా హైదరాబాద్ చేరి ముమ్మరంగా సాధన చేస్తున్నారు. తొలి మ్యాచ్ నుంచే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ అత్యుత్తమ జట్టును బరిలోకి దించనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వేలానికి ముందే కోర్ టీమ్ సభ్యులను రిటైన్ చేసుకోవడం ఆరెంజ్ ఆర్మీకి కలిసొచ్చే అంశం. వేలానికి ముందే అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకుంది. గత సీజన్‌లో ఈ ఇద్దరూ పరుగుల విధ్వంసం సృష్టించారు. జట్టుకు అదిరిపోయే ఆరంభాలను అందించారు. ఈ క్రమంలోనే ఈ జోడీనే మరోసారి సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. జట్టులోకి కొత్తగా వచ్చిన ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. అయితే టాప్-3 బ్యాటర్లు లెఫ్టాండర్సే కావడం సన్‌రైజర్స్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం ఆలోచిస్తే టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయవచ్చు.మిడిలార్డర్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్ బరిలోకి దిగనున్నారు. గతేడాది నితీష్, క్లాసెన్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అభినవ్ మనోహర్ కూడా చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరుగుండదు. అభినవ్ మనోహర్‌కు ఫినిషర్‌గా గుర్తింపు ఉంది. ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు లేవు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అభినవ్ మనోహర్‌లు స్పిన్ బౌలింగ్ చేయగలరు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ బరిలోకి దిగనున్నాడు. ఈ క్రమంలోనే బ్యాటింగ్ డెప్త్ కోసం పేస్ ఆల్‌రౌండర్ అయిన వియాన్ మల్డర్‌ను ఆడించే అవకాశం ఉంది. ఉప్పల్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనున్ననేపథ్యంలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వనుంది. స్పిన్నర్ కావాలని భావిస్తే వియాన్ మల్డర్ స్థానంలో ఆడమ్ జంపా బరిలోకి దిగుతాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ విభాగాన్ని ప్యాట్ కమిన్స్‌తో పాటు మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్ నడిపించనున్నారు. ఈ ముగ్గురికి నితీష్ కుమార్ రెడ్డి అండగా నిలవనున్నాడు. వియాన్ మల్డర్ బరిలోకి దిగితే అతను కూడా పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలున్నాయి. బౌలింగ్‌లో కమిన్స్‌తో పాటు షమీ రాణిస్తే ఆరెంజ్ ఆర్మీకి తిరుగుండదు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ ఆడనున్నాడు. అయితే సన్‌రైజర్స్ జట్టులో 11 మంది బ్యాటర్లకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉండటం కలిసొచ్చే అంశం. ఇంపాక్ట్ ప్లేయర్లుగా సమర్జిత్ సింగ్, సచిన్ బేబీలు ఆడనున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా):ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, వియాన్ మల్డర్/ఆడమ్ జంపా, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ, రాహుల్ చాహర్.ఇంపాక్ట్ ప్లేయర్స్: సమర్జిత్ సింగ్, సచిన్ బేబీ

# మైదానంలో నాకు అండగా నిలవండి

**● ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా**

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.





# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

### - సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు

బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.

# మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా...

### ● తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్

### - అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్

స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.






# జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల

### - బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం




మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పొగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్సాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656